ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
ఆదివారం 20, ఆగస్టు 2023 | 8 పేజీలు

## కడెం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం



2లో...

# సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త

**ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు**

**డెంగీ, మలేరియా, సాధారణ జ్వరాలు ప్రబలే అవకాశం**

**పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అంటున్న వైద్యులు**

2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** వానాకాలం ఆరంభంలో దోమల వలన వేలాది మంది సీజనల్ జ్వరాల బారినపడి ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి. అనాఫిలిస్, క్యూలెక్స్, ఎడిస్, మన్సోనియా, ఆర్మిజరిస్ అనే ఐదు రకాల దోమల వల్లనే ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారు. ఆర్మిజరిస్ దోమల వలన వచ్చే జబ్బులు 90శాతం ప్రాణాంతకం కావు. కానీ మిగిలినవాటి వలన మనిషి ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది. ఈ దోమలు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్యా, చిన్న పిల్లలకు మెదడువాపు వంటి అంటువ్యాధులు వస్తాయి. ఈ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉండే నీటిలో గుడ్లు పెడతాయి. ఆ గుడ్లు 8రోజులలో పిల్లలుగా మారతాయి. నీరు నిల్వ లేకుండా చూసు కుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు.





## ఓటు హక్కును వినియోగించుకుని దేశాన్ని అభివృద్ధి చేసుకుందాం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

**కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ఓటు హక్కు గల ప్రతీ ఒక్కరు తమ ఓటును ఎలాంటి ఒత్తిడులకు ప్రలోభాలకు లోను కాకుండా సక్రమంగా వినియోగించుకొని సమర్థవంతమై నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేవాన్ని అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సమదేవరావు అన్నారు. భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ నుండి బస్టాండ్ మీదుగా తిరిగి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఐ ఓట్ ఫర్ షూర్ నినాదంతో జిల్లా రెవెన్యూ అధికారి సురేష్ జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

## ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయం



8లో...

# శిథిలావస్థలో పాఠశాల భవనం

**- పెచ్చులూడిన బిల్డింగ్ స్లాబ్ - ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు**

**నేరడిగొండ, ప్రభాతవార్త:** పెచ్చులూడిపోతున్న పైకప్పు.. వర్షం పడితే ఉరుస్తున్న భవనం.. ఏక్షణానా ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల్లో భయం. ఇది మండలంలోని పీచర గ్రామంలోని ప్రభుత్వ గిరిజన పాఠశాల దుస్థితి. ఈ పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుతున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు పాఠశాల పైకప్పు శిథిలావస్థకు చేరింది. కురుస్తున్న భారీ వర్షాల వల్ల పైకప్పు, గోడల్లోంచి వర్షపు నీరు కారుతుండంతో ఎప్పుడు కూలిపోతుందో అనే భయాందోళనతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ తరగతులు వింటున్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు.



2లో...



## మాస్టర్‌ప్లాన్ రద్దుపై నిరసన తెలిపిన బీజేపీ నాయకులపై పోలీసుల లాఠీచార్జీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ గత ఐదు రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో వారు జాతీయ రహదారి బస్టాండ్ ఎదురుగా నిరసన తెలుపుతూ మాస్టర్‌ప్లాన్‌ను వెంటనే రద్దుచేయాలని ఆందోళనకు దిగారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జ్ చేశారు. మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి మంత్రికి ఇచ్చిన గడువు ముగియడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టడంతో వారికి, పోలీసుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికార పార్టీకి చెందిన మంత్రి రైతులను, ప్రజలను మోసం చేస్తూ ఇండస్ట్రియల్ కోసం పచ్చని పొలాలను, రైతులను నట్టేట ముంచుతు న్నాడని, శాంతియుతంగా ర్యాలీ తీస్తూ ధర్నా చేస్తున్న



బీజేపీ కార్యకర్తలను పోలీసులు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, శాంతియుతంగా ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అనుమతి కోరగా పోలీసులు వారికి అనుమతి ఇవ్వకపోవడంతో మహేశ్వర్‌రెడ్డి తన ఇంటివద్దే

### నిర్మల్‌లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు

### ఆమరణ దీక్షతో క్షీణిస్తున్న మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్యం

### నిర్మల్ బస్టాండ్ ఎదురుగా బీజేపీ నాయకులు, కార్యకర్తల నిరసనలు

### బీజేపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జి

ఆమరణ దీక్షకు పూనుకున్నారని వారన్నారు. ఒకరోజు దీక్ష కోసం పోలీసులు అడ్డుచెప్పడంతో పోలీసులు ముందస్తుగా బీజేపీ నాయకులను, కార్యకర్తలను నిర్భంధించే ప్రయత్నం చేశారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు క్షీణించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.





## నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకి సన్మానం

కడెం, ప్రభాతవార్త : తదల

యువజన కాంగ్రెస్ అన్ని మండలాల నూతన కమిటీలని ఇటీవల నియమించగా వారినఇ కడెంలో ఖానాపూర్‌లో నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండుకూర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ సీనియర్ నాయకుల సమక్షంలో అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకి ఘనంగా శాలువతో సన్మానించారు. నూతన కమిటీలలో అధ్యక్షులుగా కడెం అల్లి శ్రీకాంత్, ఖానాపూర్ సచిన్, దస్తురాబాద్ సుభాష్, జన్నారం రాకేష్, ఉట్నూర్ సలీం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బండ నితిన్, ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ ప్రసిడెంట్ రాకేష్‌లకి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ము విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకి యువజన కాంగ్రెస్ శ్రేణులు ఎన్ఎస్‌యుఐ శ్రేణులు సైనికులు పనిచేసి కాంగ్రెస్‌ని అధికారంలోకి తేవాలి అని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ పార్టీ మమ్మల్ని గుర్తించి మాకు మరింత బాధ్యతని పెంచిందని పార్టీ బలోపేతంకి మరింత కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ లింగంపెల్లి చంద్రయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, ఎస్సీసెల్ జిల్ల అధ్యక్షులు తరి శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఎక్బాల్ జన్నారం ఖానాపూర్ ఉట్నూర్, ఇంద్రవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్ గంగాధర్, మల్లారెడ్డి, నాగోరావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ నాయకులు ఇమ్రాన్, అజ్మద్, దూదిరాం రహీమ్, జగన్‌రెడ్డి, యాదగిరి కుమార్, చారి పాల్గొన్నారు.



## గిరిజన మహిళలను కారణం లేకుండా అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం

ఎస్సీ, ఎస్టీ రైడ్స్ మండల అధ్యక్షులు దండు సాయన్న

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని అంబేద్కర్ వద్ద దళిత గిరిజన సంఘ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీ నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ఎలాంటి కారణం లేకుండా గిరిజన మహిళను అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఒక మహిళ అని కూడా చూడకుండా చితకబాదిన పోలీసులను వెంటనే విధుల నుంచి తొలగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని దళిత గగిరిజన సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైడ్స్ మండల ప్రధాన కార్యదర్శి గుడిసెరం లింగం, మండల కోఆర్డినేటర్ తలారి వినీత్, కార్యదర్శి మక్నూర్ సుమన్, తాండ్ర రాజేశ్వర్, అనిల్, రఘు, బాబు నాయక్, శివాజీ నాయక్ తదితరులు దళిత గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సౌకర్యాల సమస్యతో విద్యార్థులకు ఇబ్బందులు

కడెం, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సౌకర్యాల సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయులు నిలదీశారు. పాఠశాలలోని తరగతి గదులలో ట్యూబ్‌లైట్ లేక చీకటి గదులలో విద్యార్థులు చదువుకుంటున్నారని తరగతి గదులలో బ్లాక్ బోర్డులు సైతం సక్రమంఆ లేవని స్వీపర్స్ లేకపోవడంతో విద్యార్థులే తరగతి గదులను శుభ్రం చేసుకుంటున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు ఈ అకాడమి ఇయర్ పాఠశాల ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా హిందీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు హిందీ పుస్తకం తెరవని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పాఠశాలలో మౌళిక సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ స్వప్న మాట్లాడారు. పాఠశాలలో స్కూలుకు వస్తున్న 75 వేల స్కూల్ గ్రాంట్ సరిపోవడం లేదని స్కూల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## టిఎస్ ఆర్టీసీ వెహికిల్ ట్రాకింగ్ ఆప్ ఇన్‌స్టాల్ చేసుకోండి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

టిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఇటీవలే గమ్యం ఆప్‌ను లాంఛ్‌చేసిన సంగతి తెలిసిందే. మనం వెళ్తున్న బస్సు ఎక్కడుందో తెలుసుకోవడానికి మన బంధువులు కానీ, మన పిల్లలు బస్సుఎక్కి పోతున్నప్పుడు మీ మొబైల్‌లోనే అరచేతిలో చూసుకోవచ్చు. బస్సు ఎక్కడుందో ఎక్కడి వరకు వెళ్లిందో మనమే కనుక్కోవచ్చు. డ్రైవర్‌కు ఫోన్‌చేసే అవసరం లేదు. పిల్లలకు ఫోన్‌చేసే అవసరం కూడాలేదు. ఆన్‌రైడ్ ఫోన్ ఉన్న ప్రతీ ఒక్క ప్రయాణీకుడు ఈ ఆప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు. నిర్మల్‌బస్టాండ్‌లో ప్రతీ ఒక్క ప్రయాణీకుడు వారి ఫోన్‌లో ఆర్టీసీ సిబ్బంది టిఎస్‌ఆర్టీసీగమ్యం ఆప్ ఇన్‌స్టాల్ చేసి ఇస్తున్నారు. వాటి ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రయాణీకులు మీ మొబైల్ ఫోన్‌లోని ప్లేస్టోర్‌లో టిఎస్‌ఆర్టీసీగమ్యం ఆప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ జిఎస్ నారాయణ, కె.ఎమ్‌రెడ్డి, కంట్రోలర్, రిజర్వేషన్ ఇంచార్జి టి.వి.రమణ, బస్‌పాస్ గంగన్న, పి.నారాయణ పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ముధోల్, ప్రభాతవార్త :

అన్నివర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాసర మండలంలోని టాక్లి గ్రామానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమరంగానికి ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటికలను సాకారం చేయడానికి ప్రభుత్వ ఇళ్ల పట్టాలను అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలకు గ్రామస్థులు తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, సర్పంచ్ శోభాతాయి సాయినాథ్, కుంటాల సర్పంచ్ సమత వెంకటేష్ ఆర్ఐ అభిమన్యు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో నాగుల పంచమి వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నాగుల పంచమి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నాలుగ పుట్టకు పూజలు చేసి హారతినిచ్చారు. విద్యార్థులు నాగిని నృత్యాలు చేశారు. అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ నాగుల పంచమి విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు దోమల నివారణ దినోత్సవం



**చండూరు,19ఆగష్టు,ప్రభాతవార్త :** మలేరియా,డెంగ్యూ,చికున్‌గున్యా ఇవి దోమల వల్ల వ్యాపించే ప్రాణాంతక జ్వరాలు.చిన్న దోమ ఎంత ప్రమాదాన్ని తీసుకువస్తుందో చెప్పడానికి ఈ జ్వరాలే ఉదాహరణ.మనుషుల రక్తాన్ని పీల్చి వ్యాధులబారిన పడవేసే దోమల బెడద పట్టణాలతో పాటు, గ్రామీణ , గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా ఉంది.ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా జ్వరాలు, ఈడిస్ , క్యూలెక్స్ దోమలవల్ల బోదకాలు వస్తాయి.దోమల బారిన పడకుండా వాటిని తరిమికొట్టే జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్యాలబారిన పడకుండా ఉండగలమని వైద్యులు సూచిస్తున్నారు.ప్రపంచానికి కామన్ శత్రువుగా మారిన దోమల ఆటకట్టించడానికి సర్ రోలాడ్ రాస్ శతాబ్దం క్రితమే రంగంలోకి దిగారు. 1887లో ఆయన దోమల ద్వారానే మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని నిర్ధారించారు. ఈ పరిశోధనకు గాను ఆయనకు నోబల్ బహుమతి వచ్చింది, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని లండన్ స్కూల్‌ఆఫ్ జెనిక్ అండ్ ట్రాపికల్ మెడిసన్ ఆగష్టు 20వ తేదీని దోమల నివారణ దినంగా ప్రకటించింది.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కురిసే వర్షాల కారణంగా రోడ్లపైన కొబ్బరిబోండాలు, పూల కుండీలు,పాతటైర్లు,తదితర నీటి నిల్వలు వీటి ఆవాసకేంద్రాలు.అవసరాలకోసం నీటిని కుండీలు,ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో నిల్వ చేయడం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులవ్యాప్తికి కారణం అవుతున్నాయి.నిలువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెడతాయి.ఒక దోమ 100నుండి 2వందల వరకు గుడ్లను పెడుతుంది, ఇవన్నీ 8నుంచి 10రోజుల్లో దోమలుగా మారిపోతాయి.గుడ్డునుండి లార్వా, ప్యూపా, అడల్ట్ మస్కిటోగా రూపాంతరం చెందుతాయి.దోమల దాడిని తట్టుకునేందుకు ప్రజలలకు ప్రతి నెల నిత్యావసర సామాగ్రి మాదిరిగానే యాంటి మస్కిటోలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించక తప్పటంలేదు

### అరికట్టేదెలా...

దోమ ఎగురుతున్నప్పుడు పట్టుకోవడం ,చంపడం చాలా కష్టం.కానీ దోమలు నీటిలో లార్వా, ప్యూపా దశలో పెరుగుతున్నప్పుడు నాశనం చేయడం సులువు. అవి ఇంటిలోపల నిల్వ చేసే కుండీలల్లో చిన్నచిన్న పురుగుల్లా కనిపిస్తుంటాయి.దోమ పిల్లలు(లార్వా) నిల్వనీటిలో ఉన్నట్లైయితే ఆ నీటిని మట్టిలేదా ఇసుకలో పారబోయాలి ఇలా చేయడం వల్ల లార్వా, ప్యూపా దశల్లో వాటిని వందల సంఖ్యల్లో నాశనం చేయవచ్చు.ఇళ్లల్లోకి దోమలు ప్రవేశించే కిటికీలవంటి ద్వారాలవద్ద తులసి మొక్కలను పెంచినట్లైతే అవి దోమలను దూరం చేయడమే కాకుండా వృద్ధికాకుండా చూస్తాయి.అదేవిదంగా లెమన్‌ఆయిల్, యూకలిప్టస్ ఆయిల్‌మిశ్రమం దోమలను తరిమి కొడుతుంది.దోమలను తరిమికొట్టడంలో కర్పూరం మెరుగ్గా పనిచేస్తుంది.

# ప్రజా ఉద్యమంలో తిరుగులేని పోరాటం చేసిన యుద్ధ నౌక గద్దర్



### - గద్దర్ సంతాప సభలో వక్తలు

**భువనగిరి ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్‌లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సలహాదారులు బట్టు రామచంద్రయ్య అధ్యక్షతన గద్దర్–జహీర్ అలీఖాన్ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ ఆర్.నాగభూషణ్ మాట్లాడుతూ.. పీడిత ప్రజల కోసం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా గద్దర్ ఆటా పాట మాట ప్రజా ఉద్యమంలో తిరుగులేని పోరాటాన్ని చాలా బలమైనదని అందుకే దోపిడీ ఆంధ్రా ప్రాంత పాలకులు గద్దర్‌పై కాల్పులు జరిపారని, అయిన గద్దర్ తన పోరాటాన్ని అపలేదని, రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని లాబింగ్‌లతో తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని చెప్పి వాటికి వ్యతిరేకంగా ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణకై తెలంగాణ ప్రజా ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాన్ని ముందుకు నడిపించి అలా ఆయన జీవితం మొత్తం పేద ప్రజల కోసం పనిచేసాడని అలాగే జహీర్ అలీఖాన్ కూడా మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకికవాదం కోసం ప్రజాస్వామిక హక్కుల కోసం అనేక రంగాల్లో ప్రజల కోసం పనిచేసాడని, ఇప్పుడు వీరిద్దరి మరణం పీడిత ప్రజలకు ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని, ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కొనసాగుతున్న దోపిడీ మతోన్మాద ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామికవాదులు వారు చూపిన మార్గంలో దోపిడీ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛా సమానత స్థాపనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎస్.మల్లారెడ్డి, సిపిఎం(ఎల్) రాష్ట్ర నాయకులు కెవిడి ఉప్పలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకాల అశోక్, సామాజిక కార్యకర్త శీలం స్వామి, డిటిఎఫ్ జిల్లా బాధ్యులు బాలనర్సహ్మా, కాంగ్రెస్ పార్టీ జిల్లా బాధ్యులు బాలనర్సహ్మా, కాంగ్రెస్ పార్టీ జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, జి.శ్రీనివాస్‌చారి, కావాలి యాదయ్య, రాసాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో కొత్తగా రెండు హెల్త్ సబ్ సెంటర్లు

### ఒక్కో సెంటర్‌కు రూ. 20 లక్షలు మంజూరు

### మంజూరు చేసిన సీఎం కెసిఆర్,

### మంత్రి హరీష్‌రావులకు ధన్యవాదాలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలానికి కొత్తగా రెండు హెల్త్ సబ్ సెంటర్‌లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ సబ్ సెంటర్‌లను గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సబ్ సెంటర్‌లను మంజూరు చేసిందని తెలిపారు. సబ్ సెంటర్ భవనాలను నిర్మించేందుకు వీటిని ఉపయోగించనున్నారు. కొత్తగా ఈ రెండు సబ్ సెంటర్‌లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ సబ్ సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని



సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే వీటి నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి తెలిపారు.

## మంచిర్యాల వార్త



# కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి మంచిర్యాల ఆధ్వర్యంలో ఆగస్టు మాస మొదటి సమావేశం ఆదివారం తేది ఉదయం 10 గంటలకు కృష్ణవేణి స్కూల్(ఫ్లైఓర్) బ్రిడ్జి మంచిర్యాల నందు నిర్వహించబడును. కవి సమ్మేళనం అనంతరం జానపద సాహిత్యం పై సంగీత సాహిత్య సుధా వాహిని వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ ప్రసంగం ఉంటుందని కావున సాహజత్యాభిమనులు కవులు రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని సాహితీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష/ప్రధాన కార్యదర్శి దండనాయకుల వామన్ రావు అల్లాడి శ్రీనివాస్ జిల్లా సాహితి సంరక్షణ సమితి మంచిర్యాల వారి ఆధ్వర్యంలో ఆహ్వానించారు.

# ఇటిక్యాల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన నూతన విగ్రహా పునఃప్రతిష్టాపన



**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఇటిక్యాలలో గల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శిఖర కళశ, ధ్వజ, గరుడ మూర్తుల నూతన విగ్రహపునఃప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం, ఈ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ గొల్లపల్లి శ్రీధరాచార్యులు, బ్రహ్మశ్రీ గొల్లపల్లి రామానందా చార్య స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా డా॥చంద్రమోహన్ గౌడ్ ఉదారి



నియామక పత్రం స్వీకరిస్తున్న చంద్రమోహన్‌గౌడ్

**మంచిర్యాల, ప్రభాతవార్త :** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం హైదరాబాద్‌లో పల్లవి గార్డెన్స్‌లో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై సెప్టెంబర్ 10న సరూర్ నగర్ స్టేడియం మైదానంలో జరిగే బీసీ సంహ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా విద్యావేత్త, స్వచ్ఛంద సంస్థల సేవకుడు, సామాజిక కార్యకర్త అయినటువంటి డా॥చంద్రమోహన్ గౌడ్ ఉదారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కుమార్, కార్యనిర్వహాక అధ్యక్షుడు కలవచర్ల శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాపర్ల పనితీరు అభినందనీయం

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

**-ఫొటోగ్రాఫర్లను ఫోటో తీసిన ఎమ్మెల్యే**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాలు, మధురమైన ఘట్టాలను చిరకాలం చూసుకునే సౌలభ్యం ఫోటోల ద్వారా మాత్రమే సాధ్యమని, తమ చిత్రాల ద్వారా అందరి మోముల్లో చిరునవ్వు తెప్పించే ఫోటోగ్రాఫర్ల పనితీరు అభినందనీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర ామానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుయ్యారు. ఈసందర్భంగా అసోసి యేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, మొదటి ఫోటో సృష్టికర్త లూయిన్ జాక్వెస్ మాండే డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అద ే విధంగా ఇటీవల





జరిగిన ఫోటో గ్రఫీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పలువురు పోటోగ్రాఫర్‌ల కు ప్రశంస పత్రాలు, బహుమతులు అందించి వారి పనితీరును ప్రశంసించారు. ఈకార్య క్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు మెట్టు ప్రహ్లాద్, అసోసియేషన్ అధ్యక్షులు దోడ అశోక్, మురలీధర్ అహుజా, అనిల్‌కుమార్, ప్రవీణ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## జోరు వాన.. పొంగి పొర్లిన వాగులు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండలంలోని శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వాంకిడి దగ్గర బ్రిడ్జిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రాజురా, రాజురతండా, సక్రినాయక్ తండా గ్రామాల ప్రజలు గంటపాటు నిరీక్షించారు. మరోవైపు వాగు పరివాహక ప్రాంతాల్లోని పంట పొలాల్లో నీరు నిలిచిపోవడంతో పత్తి, సోయా, కంది పంటలు నీటమునిగాయి.

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

**-లబ్దిదారులకు చెక్కులు అందజేత**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

నిరుపేదల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బృహత్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, కుల, మతాలకు అతీతంగా అందరి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే జోగురామన్న పునరుద్ఘాటించారు. పట్టణంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో శనివారం మైనార్టీలకు వందశాతం రాయితీతో అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జహీర్ రంజాని, ఎంపీపీలు గండ్రత్ రమేశ్, తుల శ్రీనివాస్, మార్శెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, డీఎండబ్ల్యూఓ కృష్ణవేణి, నాయకులు దుర్గం శేఖర్‌లు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక బహుమతులు అందజేత




**నస్పూర్, ప్రభాతవార్త**

జూన్ నెలలో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 డిస్పెన్సరీ ఉద్యోగులు విజయ, మానసలకు జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి శనివారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీయం మాట్లాడుతూ ప్రతి నెలా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నందుకు డీవైసీఎంఓ డాక్టర్ రమేష్ బాబును జీయం ప్రత్యేకంగా అభినందించారు. ప్రోత్సాహక బహుమతులతో ఉద్యోగుల్లో విధుల పట్ల మరింత శ్రద్ధ, ఆసక్తి పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కెతిరెడ్డి సురేందర్ రెడ్డి, డీవైసీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ వేదవ్యాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవత్వపు దినోత్సవం సందర్బంగా అన్నదాన కార్యక్రమం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని శనివారం రోజున దాతల కోరికపై అమ్మ ఒడి ఎన్‌జిఓ అన్నాదాత ప్రాజెక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ ఆశ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో కొనసాగింపుగా శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో అన్నమోరామచంద్ర అని అలమటించే ఎందోరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లిలో 202వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రోజు కీ॥శే॥ మద్ది కిశోర్ వర్ధంతి సందర్భంగా వారి మిత్రులు నాగబండి శ్రీనివాస్, ఎస్‌కె రియాజ్, మురుకురి శ్రావణ్‌లు పూర్తి సహకారంతో అన్నదానం చేయడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్‌లో భాగంగా 202వ వారాలు అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ రోజు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల నారాయణ, ఎం.డి యూసఫ్, పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**-పన్నాల సుజాతకు ఘన సన్మానం**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని బరంపూర్ గ్రామం గుట్టమీద శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా కోడద్ గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యక పూజలు చేసి భజన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమం, భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు జడ్పీటీసీని శాలువాతో సన్మానించారు. అదే గ్రామానికి చెందిన పన్నాల సుజాత ఎమ్మార్వోగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఆమెను కూడా సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, ప్రతాప్, నాగరెడ్డి, రాజు, మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశన్న, మేర రమేశ్, ఆదిలాబాద్ వాకింగ్ సభ్యులు ఎల్‌టీ గోవర్ధన్‌రెడ్డి, దేరా కృష్ణారెడ్డి, ఏలుగు సంజీవ్, రమేశ్‌రెడ్డి, కోడద్ గ్రామస్తులు లక్ష్మారెడ్డి, పి గంగారెడ్డి పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు ఎటువంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలి

**-తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సనీవ్ కుమార్**

**- పట్టణంలో నిరసన ర్యాలీ**




**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు ఎటువంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ యూనిటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు సమ్మెలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నుంచి సమ్మెలో భాగంగా సమ్మె బ్యానర్‌తో కలెక్టర్ చౌక్, ఎన్‌టీఆర్ చౌక్, ఆర్టీసీ బస్టాండ్ మొదలైన వివిధ కూడళిలో ప్రదర్శన ర్యాలీతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సనీవ్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఏఎన్‌ఎం నాయకులు పుష్పాల విజయలక్ష్మీ, ఆనందబాయ్, సవిత్రా పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**
సిర్పూర్ (టి) తహసీల్దార్ లలిత ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం రోజున మండల కేంద్రంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమం సాంఘీక సంక్షేమ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నిదానంతో మండల్ కేంద్రంలో అధికారులు ప్రజా ప్రతినిధులతో విద్యార్థిని విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లలిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లలిత, ఎస్సై ది కొండ రమేష్ గౌడ్, ఆర్ఐ ముబినహిమత్ జుగాడి రావ్ జూనియర్ అసిస్టెంట్ వేణు మండల కో ఆర్షన్ సభ్యులు కిషోర్ హుస్సేన్




ఏపీఎం దుర్గయ్య ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ భూపెల్లి తిరుపతి వాలంటీర్లు రోహిత్ అజయ్ ,రమేష్ సా:ఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాల్‌రాజ్ ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 13బి. హాజరైన ఆయాశాఖల అధికారులు

**రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయం**

**- జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటేందుకు స్థలాల గుర్తింపు - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**




**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**
స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, నిర్మల్ జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటేందుకు స్థలాల గుర్తించి గుంతల తవ్వకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డిఆర్‌డివో, ఆయిల్‌ఫామ్, తదితర అంశాలపై ఆర్ఎం, ఎల్‌డిఎం, డిపిఎం, ఏపిఎం, సీసీలు, వివోఏలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో కేటాయించిన 4 లక్షల మొక్కలలో డిఆర్‌డివో 1.50 లక్షలు, అటవీశాఖకు 1.50 లక్షలు మిగతా సంబంధితశాఖలకు కేటాయించిన లక్ష మొక్కలు మొత్తం 4 లక్షల మొక్కలు ఒకేరోజు 26వ తేదిన నాటడం జరుగుతుందని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రినిధి బ్యాంక్ లింకేజీ, సోలార్, ఫిష్‌పాంట్స్, కోళ్ల పెంపకం, గొర్రెలు, గేదెలు, పండ్లు, కూరగాయల తోటలపై సమీక్షించారు. జిల్లాలో లక్షాలకనుగుణంగా గొర్రెల యూనిట్లు, గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొర్రెల కొనుగోలు, లబ్ధిదారులకుం పంపిణీ, గొర్రెలకు భీమా సౌకర్యం కల్పన, తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. ఆయిల్‌ఫామ్ మొక్కల టార్గెట్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో విజయలక్ష్మి, డిపివో అంజి ప్రసాద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇందులో భాగంగా శనివారం రోజు నమోదైన వర్షపాతం వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి. కుభీర్‌లో 28.8 మి.మీటర్లు, తానూర్‌లో 48.4 మి.మీ, బాసరలో 43.2, ముథోల్‌లో 59.8, భైంసాలో 65.4, కుంటాలలో 67.4, నర్సాపూర్(జి)లో 57.4, లోకేశ్వరంలో 60, దిలావర్‌పూర్‌లో 86.6, సారంగాపూర్‌లో 86.4, నిర్మల్‌లో 102.2 మీ.మీ, నిర్మల్ రూరల్‌లో 72.4, సోన్‌లో 83.8, లక్ష్మణచాందలో 53.4, మామడలో 62.4, పెంబిలో 51.2, ఖానాపూర్ 67.8, కడెం పెద్దూర్‌లో 72.4, దస్తురాబాద్‌లో 65.4 మీల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా మొత్తంగా 65 శాతంగా వర్షపాతం నమోదైంది.

## తరోడా గ్రామంలో ఘనంగా అన్నబావు సాఠే జయంతి

**ముథోల్, ప్రభాతవార్త :**
ముథోల్ మండలంలోని తరోడా గ్రామంలో శనివారం కవి, రచయిత సాహిత్య సామ్రాట్ అన్నబావు సాటే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముథోల్ తాలూకా అన్నబావు సాటే కమిటి అధ్యక్షులు ఉత్తం బాలేరావు ముఖ్య అతిథిగా పాల్గొని అన్నబావు సాటే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరోడా గ్రామంలో అన్నబావు సాటే సంఘం కోసం స్థలాన్ని కేటాయించాలని గ్రామ సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కుభీర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ గాడెకర్, ఏఎంసి డైరెక్టర్ చిలిమ్‌కర్ గంగాధర్, సినిమా డైరెక్టర్ కొత్తూరు శంకర్, అనిల్ మిర్జాపూర్, గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, బుడాజి, అడెల్లు దత్తు, విష్ణు, నందు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను కలిసిన అడెల్లి పోచమ్మ ఆలయ చైర్మెన్ ఐటి చందు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీదేవిని అడెల్లి పోచమ్మ దేవాలయ చైర్మెన్ అయిటి చందుతోపాటు పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ చిన్నయ్య, శ్రీనివాస్, రమణ, వరుణ్, మల్లయ్య, రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ ఎంపిసి గ్రూపులో స్పాట్ అడ్మిషన్లు

**- ప్రిన్సిపాల్ రామ కళ్యాణి**

**సారంగాపూర్, ప్రభాతవార్త :**
సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల జామ్‌లో నిర్మల్ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఎంపిసి గ్రూప్, ఎస్సీ విభాగంలో 3 సీట్లు ఉన్నాయని, కావున ఆసక్తి కలిగిన వారు తేది 22 ఆగష్టు 2023 మంగళవారం అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో స్పాట్ అడ్మిషన్ కొరకు రాగలరని తెలిపారు. ఏప్రిల్ 23లో మొదటి సారి పరీక్ష వ్రాసి, పాస్ అయిన వారు మాత్రమే అర్హులు అని అన్నారు.

## కెరమెరి మండల కేంద్రంలో 5కే రన్



**కెరమెరి, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కెరమెరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుండి కేస్లాగూడ గ్రామ పంచాయతీ వరకు 5కే రన్ తహసీల్దారన జమీన్ హైమద్, ఎంపీడీఓ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 1 వరకు మండలంలోని ప్రతీ ఒక్క యువత ఓటు హక్కు కల్పించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతిరాం, మాజీ కో ఆప్షన్ సభ్యులు కుతబొద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యూనిస్, కంబాల వినేష్, కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మారుతి, యువత పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో ఒరికి గాయాలు



**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**
మండల కేంద్రానికి చెందిన మడే శంకర్ (9) మూగ బాలుడు తన చెల్లిని తీసుకొని పాఠశాలలకు వెళ్తున్న క్రమంలో వెళ్తున్న పిచ్చికుక్క ఒక్కసారిగా శంకర్‌పై దాడి చేసింది. దీంతో శంకర్ ఎడమ చేతికి, కుడి కాలు, తొడకు గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం బాలున్ని కుటుంబ సభ్యులు కౌటాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాగా పిచ్చి కుక్కల బెడద గ్రామాల్లో తీవ్రంగా ఉంటుందని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పిచ్చి క్కులను నిర్మూలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**
మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటియూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట కాంట్రాక్ట్ కార్మికు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సమస్యలు పరిష్కారం పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటియూ నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో సెప్టెంబర్ 2 నుండి సమ్మె చేపడతామని సీఐటియూ నాయకులు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుర్గం లింగ్య , సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముంజం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాక్షులు ఓదేలు, రాజేందర్ కార్యదర్శి మండల అధ్యక్ష కార్యదర్శులతో పాటు దాదాపు 21 మండలాల నుండి 300కు పైగా కార్మికులు పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో ఓట్ ఫర్ షూర్ 5కే రన్

**బెజ్జూర్, ప్రభాతవార్త :**
బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ బ్రహ్మేశ్వర్ ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓట్ ఫర్ షూర్ నినాదంతో 5కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని రాజ్యాంగగం కల్పించిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయం

**-మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం**

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**



నస్పూర్, ప్రభాతవార్త

కారుణ్య నియామకాల్లో భాగంగా సింగరేణి సంస్థల్లో ఉద్యోగాలు పొంది, వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న యువ ఉద్యోగులు సామాజిక సేవలో భాగంగా రక్తదానం చేయడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. శనివారం ఆర్కే-8 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన 17 మంది యువ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో ఎంత డబ్బు వెచ్చించిన రక్తాన్ని కొనలేమని, రక్తాదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటానికి దోహదపడుతుంద న్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆపదలో ఉన్న తలసేమియా, సికిల్ సేల్ వ్యాధి గ్రస్తులకు రక్తాన్ని అందించడం హర్షణీయమన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, డీవైసీఎంవో డాక్టర్ పి.రమేష్ బాబు, డాక్టర్ వేదవ్యాస్, వృత్తి శిక్షణ కేంద్రం ఎస్వోఎం కల్లూరి వెంకటరామారావు, వృత్తి శిక్షణ కేంద్రం శిక్షకులు రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున బెల్లంపల్లి మండల పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వేణు ఆధ్వర్యంలో బెల్లంపల్లి తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కాంటా చౌరస్తాలో సభ్యులందరి సమక్షంలో కేక్ కటన చేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గౌరవ సలహాదారులు కాంపెల్లి శంకర్ బాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకునూరి రాజకుమార్, పట్టణ అధ్యక్షులు కుంబాల రాజేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాంపెల్లి విజయ్, పట్టణ కోశాధికారి మడుపు విక్రమ్, పట్టణ ఉపాధ్యక్షులు మల్టీ వెంకటేష్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ**



నస్పూర్, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకటరమణ తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంకల్ప పథకంలో భాగంగా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ప్రొటెక్టివిటీ కౌన్సిల్- హైదరాబాద్ వారిచే శనివారం జిల్లా కేంద్రంలోని స్నేహ బంక్వెట్ హాల్ నందు నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి మాట్లాడుతూ సంకల్ప పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.జిఎస్ఎఫ్ డా॥వివేకవర్ధిని, ఏపిపిసి కోఆర్డినేటర్ సత్యం, సాయికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గద్దర్ సంస్మరణ సభ







మందమర్రి, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజాయుద్ధనౌక సాంస్కృతిక సారథి గద్దర్ సియాసత్ పత్రిక సంపాదకుడు భారత్ బచావో జాతీయ చైర్మన్ జహీరుద్దీన్ అలీఖాన్ సంస్మరణ సభను స్థానిక సిఆర్ క్లబ్‌లో మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాల వద్ద సభలో పాల్గొన్న వారందరూ పూలువేసి నివాళులర్పించారు. ఈ సభలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్. భారత్ బచావో జిల్లా నాయకుడు ఎండి ఇబ్రహీంలు మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ తెలంగాణ చరిత్ర సంపద అని పేర్కొన్నారు. ప్రజల కన్నీళ్లు కష్టాలు చూసి తట్టుకోలేక పాటు రాసి. ఆడి

ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్ప గాయకుడు రచయిత అని తెలిపారు. గద్దర్ భౌతికంగా లేకపోయినా ఆయన పాటలు ప్రజల గుండెల్లో సజీవంగా బతికే ఉన్నాయని తెలిపారు. నాలుగున్నర దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని దోపిడి లేని సమాజం కోసం మరణించేంతవరకు పోరాడని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప కవి రచయిత గాయకుడు కేవలం గద్దర్ మాత్రమేనని తెలిపారు. సియాసత్ పత్రిక సంపాదకుడు భారత్ బచావో వేదిక జాతీయ చైర్మన్ జహీరుద్దీన్ అలీఖాన్ నిరంతరం పాలకుల విధానాలను వార్తలు రాస్తూ ప్రజల వ్యక్తిగా నిలచాడాని తెలిపారు. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొంటూ గుండెపోటుతో మృతి చెందడం సమాజానికి తీరనిలోటు అన్నారు. ముస్లీం కుటుంబనికి చెందినటువంటి అలీఖాన్ ప్రజల హక్కుల కోసం పాలకుల వైఖరిపై ప్రజా గొంతుకగా ఎండగట్టాడని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రజలపై జరుగుతున్న హింస దాడిపై పత్రికలో ప్రచురించాడని చెప్పారు. ఓ గొప్ప ప్రజాహిత వాది అలీఖాన్ అని పేర్కొన్నారు. వారిద్దరూ ఒకే రోజు వ్యవధిలో మృత్యువాత పడడం ప్రజలకు తీరని విషాదాన్ని నింపిందని చెప్పారు. వారి ఆలోచన విధానాన్ని ఆశయాన్ని దృష్టిలో పెట్టుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా నటరాజ్ కళా నిలయం కళాకారులు అలపించిన గద్దర్ గీతాలతో సిఆర్ క్లబ్ దద్దరిల్లిపోయింది. కళాకారులు సైతం గద్దర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ కుల అధ్యక్షుడు గజ్జల రామచందర్ అధ్యక్షత వహించారు.




# పద్మశాలి రాజకీయ శంఖారావం సదస్సును విజయవంతం చేయాలి

**-మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాదాసు బాపు**

నస్పూర్, ప్రభాతవార్త

వచ్చేనెల 3న హైదరాబాద్‌లో సరూర్ నగర్ స్టేడియం కొండా లక్ష్మణ్ ప్రాంగణంలో అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంలో ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి రాజకీయ శంఖారావం సదస్సుకు జిల్లాలోని పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాదాసు బాపు పిలుపునిచ్చారు. శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో పద్మశాలి రాజకీయ శంఖారావం సదస్సు గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలని, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జనాభా ప్రాతిపదికన రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు 24 స్థానాల్లో పోటీకి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, కార్యదర్శి వేముల వీరాస్వామి, ఉపాధ్యక్షులు నీలి శ్రీనివాస్, నల్ల రవి, చిలువేరు సదానందం, వొడ్నాల శ్రీనివాస్, బండి పద్మ, రాం సత్తయ్య, వనం సత్యనారాయణ, దేవసాని నాగరాజు, వేముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల క్వీజ్‌లో సందడి చేసిన తల్లిదండ్రులు

**-తల్లిదండ్రులకు గులాబీ పువ్వులతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**

**-విద్యార్థులు కుటుంబాలు కలిసి పాఠశాలలో భోజనం**

మంచిర్యాల, ప్రభాతవార్త




జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఆదేశాల మేరకు శనివారం మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు గులాబీ పుష్పాలు అందించి సాధర స్వాగతంతో పాఠశాలలకు ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రగతి, విద్యార్థుల హాజరు, ఉత్తమ ఫలితాల సాధన, మధ్యాహ్న భోజన నిర్వహణ, మన ఊరు మన బడి తదితర విషయాలపై చర్చించారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులతో కలిసి వివిధ పాఠ్యాంశాలు, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి పాఠవాలలో భోజనం చేశారు. క్విజ్ మాస్టర్‌గా ఉపాధ్యాయులు గుండేటి యోగేశ్వర్ వ్యవహరించగా ఇంచార్జీ హెచ్.ఎం.వేణుగోపాల్, ఎం.వెంకటేశ్వర్లు, ఇ.మహేష్, డి.సునీత దేవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.రాజయ్య, ఉదయ్, నాగరాజు, శ్రీనివాస వర్మ, భాగ్యలక్ష్మి, రాజమౌళి, హరిదాస్, చారి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.